**Sakshi**

# త్వరలో వైద్య పోస్టుల భర్తీ

## మంత్రి కామినేని వెల్లడి

**కంబాలచెరువు (రాజమహేంద్రవరం):** రాష్ట్రంలో ఖాళీగా ఉన్న వెయ్యి డాక్టర్, సిబ్బంది పోస్టులను త్వరలో భర్తీ చేయనున్నట్టు మంత్రి కామినేని శ్రీనివాస్ చెప్పారు. రాజమహేంద్రవరం ప్రభుత్వాస్పత్రిలో ఏర్పాటు చేసిన డయాలసిస్ యూనిట్‌ను ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ డయాలసిస్ యూనిట్ ఉభయగోదావరి జిల్లా వాసులకు ఉపయోగపడుతుందన్నారు. జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో కాళ్లవాపు వ్యాధి ప్రభావం అధికంగా ఉందని, దీనిపై ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేశామని చెప్పారు.కార్యక్రమంలో ఎంపీ మురళీమోహన్, సిటీ ఎమ్మెల్యే ఆకుల సత్యనారాయణ, రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు. కాగా, రాష్ట్రవ్యాప్తంగా 222 అర్బన్ హెల్త్‌సెంటర్లను ప్రారంభిస్తున్నట్టు మంత్రి కామినేని తెలిపారు. రాజమహేంద్రవరం సమీపంలోని ఆనంద్‌నగర్‌లో అర్బన్ హెల్త్‌సెంటర్‌ను ఆయన ప్రారంభించారు. జిల్లాకు 21 అర్బన్ హెల్త్‌సెంటర్లు మంజూరు కాగా వాటిలో 8 రాజమహేంద్రరంలో ఏర్పాటు చేస్తున్నామన్నారు.